# Rachakonda CP distributes 50 body cameras to traffic officials

HANS NEWS SERVICE
HYDERABAD

THE Rachakonda Commissioner of Police G Sudheer Babu distributed 50 body worn cameras to traffic police officials on Monday.

The cameras will be worn by the officers and will record the events that occur on duty, which will help by recording their interactions with the public. The aim is to maintain transparency and accountability, improved officer conduct, enhanced public trust and accurate evidence collection. "The introduction of body worn cameras will not only enhance the professionalism of our officers but also increase public trust and confidence in our department," said G Sudheer Babu.



# Traffic cops get body-worn cams



*Rachakonda Commissioner of Police G Sudheer Babu distributing body-worn cameras to traffic police personnel.*

CITY BUREAU
Hyderabad

The Rachakonda Commissioner of Police, G Sudheer Babu distributed 50 body-worn cameras to traffic police officials on Monday.

The cameras will be worn by the officers while on duty and help in recording their interactions with the public and events. The aim is to maintain transparency and accountability, improve officer conduct, enhance public trust and evidence collection.

"We believe that the introduction of body-worn cameras, will not only enhance the professionalism of officers but also increase public trust and confidence in our department," said G Sudheer Babu.

# బాడీ వార్న్ కెమెరాలతో మరింత పారదర్శకత

## సిబ్బందికి 50 బాడీ కెమెరాలు అందించిన సీపీ సుధీర్‌బాబు



సిటీబ్యూరో, డిసెంబర్ 30(నమస్తే తెలంగాణ): ట్రాఫిక్ విభాగంలో ప్రజలకు మరింత పారదర్శకంగా పోలీసులు సేవలందించడంలో భాగంగా రాచకొండ కమిషనరేట్‌లో బాడీ వార్న్ కెమెరాలను అందుబాటులోకి తెచ్చినట్లు పోలీస్ కమిషర్ సుధీర్‌బాబు తెలిపారు. సోమవారం కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న 50 మంది ట్రాఫిక్ అధికారులకు ఈ కెమెరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారదర్శకత, జవాబుదారీతనం, అధికారులు ప్రజలతో మెలిగే విధానం, తద్వారా ప్రజల్లో పోలీసులపై మరింత నమ్మకం పెరుగుతుందన్నారు. ఏదైనా అనుకోని ఘటన జరిగితే దానికి కెమెరాలే సాక్ష్యం చూపుతాయన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ట్రాఫిక్ ఎస్సైలు, సీఐలకు ఈ కెమెరాలను అందించినట్లు సీపీ తెలిపారు. కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ డీసీపీలు వి.శ్రీనివాసులు, మల్లారెడ్డి, ఎస్‌ఓటీ డీసీపీలు రమణారెడ్డి, మురళీధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ విధి నిర్వహణలో మరింత పారదర్శకత : సిపి సుధీర్‌బాబు



రాచకొండ ట్రాఫిక్ పోలీసులకు శరీరంపై ధరించే కెమెరాలు అందజేస్తున్న సిపి సుధీర్‌బాబు తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 30 ప్రభాతవార్త :** విధి నిర్వహణలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం కోసం రాచకొండ ట్రాఫిక్ పోలీసులకు శరీరంపై ధరివంచే కెమెరాలను ప్రవేశపెట్టినట్లు రాచకొండ సిపి జి.సుధీర్‌బాబు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ సిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సుమారు 50 మందికి శరీరంపై ధరించే కెమెరాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపి సుధీర్‌బాబు మాట్లాడుతూ ట్రాఫిక్ విధులలో పాల్గొనే సిబ్బందిని వీటిని ధరిస్తారని, తద్వారా ప్రజలతో వారి ప్రవర్తన, పరస్పర చర్యలు రికార్డు అవుతుంటాయని తెలిపారు. పారదర్శకత, జవాబుదారితనం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజా విశ్వాసం పొందడంతోపాటు, అధికారులు, సిబ్బంది యొక్క ప్రవర్తన చర్యలు ఎప్పటికప్పుడు రికార్డు అవుతాయని తెలిపారు. ప్రజలకు నమ్మకం పెరగడంతోపాటు, అధికారులలతో ప్రజలు సంయమనంతో వ్యవహరిస్తారని తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘనలు, వివాదాలు, పరిశోధనల విషయంలో రికార్డు చేయబడిన పుటేజ్ నమ్మదగిన సాక్ష్యంగా ఉపయోగిస్తామని తెలిపారు. ట్రాఫిక్ విభాగం పనితీరు అధునీకరించేందుకు, పోలీసులకు, ప్రజలకు మధ్య విశ్వాసాన్ని పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రహదారి భద్రత మరింత పెంచడమే లక్ష్యంగా సాంకేతికతను ఉపయోగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిసిపి వి.శ్రీనివాసులు, ఎస్.మల్లారెడ్డి, డిసిపి ఎస్ఓటి ఎ.రమణారెడ్డి, డిసిపి ఎస్ఓటి -2 కె.మురళీధర్, ఈచలాన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ప్రదీప్‌బాబు, ఎస్‌హెచ్ఓ రామలక్ష్మణరాజు, కుషాయిగూడ ట్రాఫిక్ పిఎస్ టి.నరసింహా, మల్కాజిగిరి ట్రాఫిక్ పిఎస్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జవాబుదారీతనం కోసమే కెమెరాలు



**మన తెలంగాణ/సిటీ బ్యూరో:** విధి నిర్వహణలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం కోసమే బాడీ వార్న్ కెమెరాలను అందించామని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు అన్నారు. రాచకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలకు 50 బాడీ వార్న్ కెమెరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెమెరాలు ప్రజలు, ట్రాఫిక్ సిబ్బంది మధ్య నమ్మకాన్ని పెంచుతాయని అన్నారు. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ఎన్ఫోర్స్‌మెంట్‌లో పారదర్శకత పెంచేందుకు ప్రవేశపెట్టామని తెలిపారు.

- బాడీ వార్న్ కెమెరాలు అందించిన రాచకొండ సిపి సుధీర్‌బాబు

ట్రాఫిక్ విభాగ పనితీరు ఆధునీకరించడానికి, పోలీసులకు ప్రజల మధ్య విశ్వాసాన్ని పెంపొందించడానికి చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా శరీరానికి ధరించే కెమెరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. రహదారి భద్రతను మరింతగా పెంచడమే కాకుండా ప్రజలు, పోలీసుల మధ్య పారదర్శక వ్యవస్థను మరింతగా పెంపొందించడానికి సాంకేతికతను ఉపయోగిస్తామని పేర్కొన్నారు. శరీరానికి ధరించే కెమెరాల వాడకం అధికారుల వృత్తి నైపుణ్యాన్నిపెంపొందించడమే కాకుండా పోలీసు డిపార్ట్‌మెంట్‌పై ప్రజలకు నమ్మకం, విశ్వాసం పెంపొందుతుందని తెలిపారు. ఈ కెమెరాలను అధికారులు విధి నిర్వహణలో ఉన్నప్పుడు ధరిస్తారు. తద్వారా ప్రజలతో వారి ప్రవర్తన, పరస్పర చర్యలు రికార్డ్ అవుతాయి. ట్రాఫిక్ అధికారులు, ప్రజల మధ్య జరిగే పరస్పర చర్యలు రికార్డ్ చేయడంతో వివాదాలు తగ్గి ఫిర్యాదులు తగ్గుతాయి. అధికారుల ప్రవర్తన మెరుగుపడుతుంది. అధికారులు, సిబ్బంది ప్రవర్తనా చర్యలు ఎప్పటికప్పుడు రికార్డు కావడం వల్ల ప్రజలకు నమ్మకం పెరగడంతో పాటు అధికారులతో ప్రజలు సంయమనంతో, సవ్యంగా వ్యవహరించేందుకు అవకాశం ఉంటుంది. ట్రాఫిక్ ఉల్లంఘనలు, వివాదాలు లేదా పరిశోధనల విషయంలో రికార్డ్ చేయబడిన ఫుటేజ్ సాక్ష్యంగా ఉపయోగపడుతుంది. కార్యక్రమంలో డిసిపిలు వి.శ్రీనివాసులు, ఎస్. మల్లారెడ్డి, ఎ. రమణా రెడ్డి, మురళీధర్, ప్రదీప్ బాబు, ఇన్స్పెక్టర్లు రామ లక్ష్మణ రాజు, నరసింహా, రిజర్వు ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాచకొండ ట్రాఫిక్ పోలీసులకు బాడీవార్న్ కెమెరాలు



సాక్షి, సిటీబ్యూరో: క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ పోలీసుల ప్రవర్తనతో పాటు వారితో ప్రజల వ్యవహారశైలిని పర్యవేక్షించడానికి, రోడ్డు ప్రమాదాలు తదితరాలు జరిగినప్పుడు అక్కడి పరిస్థితులు పరిశీలించడానికి ఉపకరించే బాడీ వార్న్ కెమెరాలను రాచకొండ పోలీసులూ అమలులోకి తీసుకువచ్చారు. తొలి దఫా 50 కెమెరాలు ఖరీదు చేసిన పోలీసు కమిషనర్ జి.సుధీర్‌బాబు సోమవారం కమిషనరేట్‌లో జరిగిన సమావేశంలో వీటిని అధికారులకు అందించారు. కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచి లైవ్ ఫీడ్ చూడటంతో పాటు ట్రాఫిక్ పోలీసులతో దురుసుగా ప్రవర్తిస్తున్న వాహనచోదకుల ప్రవర్తనసూ వీటి ద్వారా రికార్డు చేయవచ్చు.